www.prajasakti.com

ప్రజాశక్తి

గురువారం 9 ఫిబ్రవరి 2023 5 కాకినాడ



అక్కరకు రాని 'రైతు బంధు'

- పథకం అమలులో నిర్లక్ష్యం
- అవగాహన కల్పించని అధికారులు
- ధాన్యాన్ని దాచుకోలేక దళారులకు అమ్ముకుంటున్న రైతులు

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

రైతు బంధు పథకం అమలులో నిర్లక్ష్యంతో, రైతులకు అధికారులు అవగాహన కల్పించడంలో విఫలం అవడంతో ధాన్యాన్ని దాచుకోలేక దళారులకు అమ్ముకుంటున్నామని పలువురు రైతులు నుంచి ఆరోపణలు వస్తున్నాయి. ప్రభుత్వం వ్యవసాయ మార్కెట్ శాఖ ద్వారా రైతు బంధు పథకాన్ని అమలు చేస్తోంది. రైతులకు గిట్టుబాటు ధర లని సందర్భంలో పంటలను మార్కెట్ గోదాముల్లో నిల్వ ఉంచి, సరుకు విలువలు 75 శాతంగానీ ఎక్కువ మొత్తంలో రూ.2 లక్షల వరకు గానీ రైతులు రుణం పొందవచ్చు. ఈ రుణాన్ని 180 రోజుల వరకు వడ్డీ చెల్లించాల్సిన అవసరం లేదు. రుణం పొందిన 180 రోజుల నుంచి 270 రోజుల వరకూ అధికారులు కేవలం 12 శాతం వడ్డీ మాత్రమే రైతుల నుంచి వసూలు చేస్తారు. నిల్వ చేసిన ఉత్పత్తులకు బీమా సౌకర్యం కూడా ఉంటుంది. రైతులకు ఎంతో ప్రయోజనం కలిగించే ఇటువంటి పథకం అధికారుల నిర్లక్ష్యం కారణంగా అక్కరకు రాకుండా పోతుంది. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని సేకరిస్తున్నా... ఇంకా అనేక మంది రైతులు ధాన్యాన్ని చివరకు దళారులకే అమ్ముకోవాల్సిన పరిస్థితి ఎదురవుతుంది. కాకినాడ జిల్లాలో 9 మార్కెట్ కమిటీలు ఉన్నాయి. కాకినాడ అర్బన్, కరప, కాకినాడ రూరల్, పిఠాపురం, తుని, ప్రత్తిపాడు, జగ్గంపేట, సామర్లకోట, పెద్దాపురం ప్రాంతాల్లో ఉన్నాయి. ప్రస్తుతం జిల్లాలో 15,055 మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో 16 గోదాములు ఉన్నాయి. ప్రస్తుతం 7 గోదాములు నిండి ఉన్నాయి.

పథకం అమలులో అధికారుల నిర్లక్ష్యం

రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేయాల్సిన వ్యవసాయ మార్కెట్ శాఖ అధికారులు నిర్లక్ష్యంతో రైతుల ప్రయోజనార్థం ఉపయోగపడాల్సిన వివిధ పథకాలను సక్రమంగా అమలు చేయడం లేదనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధానంగా రైతులు తమ ఉత్పత్తులను వ్యవసాయ మార్కెటింగ్‌శాఖ గోదాముల్లో నిల్వ ఉంచుకుని రుణం పొందేందుకు ఏర్పాటు చేసిన రైతు బంధు పథకం ఎక్కడా అమలు కావడంలేదు. గత మూడేళ్లుగా ఒక్క రైతు ఉత్పత్తికి కూడా గోదాముల సౌకర్యం కల్పించలేకపోయారు.

అవగాహన శూన్యం

ఈ పథకం వల్ల ఉపయోగాలపై అధికారుల నిర్లక్ష్యం కారణంగా అనేకమంది రైతులకు ఈ పథకంపై అవగాహన లేకుండా పోతోంది. కరపత్రాలు పంపిణీ, అవగాహన సదస్సులు వంటి కార్యక్రమాలు సక్రమంగా అమలు చేయడం లేదనే విమర్శలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఇప్పటికైనా అధికారులు స్పందించి అన్ని మార్కెట్ కమిటీల పరిధిలో పథకంపై రైతులకు అవగాహన కల్పించాల్సి ఉంది.

ధాన్యం దళారుల పాలు

జిల్లాలో ప్రతి సంవత్సరం ఖరీఫ్,రబీ సీజన్లలో కలిపి సుమారు 6 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి జరుగుతుంది.ఒక్కో సీజన్లో సుమారు 2.27 లక్షల ఎకరాల విస్తీర్ణంలో రైతులు వరిని పండిస్తున్నారు.దళారుల ఇష్ట రాజ్యం, సిండికేటు అవ్వడం వంటి కారణాలతో వారికి సరైన గిట్టుబాటు ధర అందడంలేదు. వేలాది రూపాయలు అప్పులు చేసి పెట్టుబడులు పెడుతున్నా ఫలితం ఉండటం లేదు. గిట్టుబాటు ధర వచ్చేంత వరకూ ఉత్పత్తులను దాచుకుందా మనుకున్నా సరైన సౌకర్యాలు లేని పరిస్థితి ఏర్పడింది. ఈనేపథ్యంలో ఇటు పంటలను దాచుకోలేక, అటు తక్కువ ధరలకు అమ్ముకోలేక రైతులు సతమతమౌతున్నారు.

రైతులు ఆసక్తి చూపడం లేదు



రైతులు ధాన్యాన్ని ఎప్పటికప్పుడు ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాల ద్వారా అమ్ముకుంటున్న నేపథ్యంలో గోదాముల్లో దాచుకునేందుకు ఆసక్తి చూపడం లేదు. రైతు బంధు పథకంపై ఎప్పటికప్పుడు అవగాహన కల్పిస్తున్నాం. తమ ఉత్పత్తులు దాచుకునేందుకు ముందుకు వస్తే గోదాముల సౌకర్యం కల్పిస్తాం.

కె.నాగేశ్వరరావు, జిల్లా వ్యవసాయ వాణిజ్య, మార్కెటింగ్ అధికారి

కదిలిన అధికారులు

రైతుల ఆందోళనతో శివారు భూముల పరిశీలన

ప్రజాశక్తి- తాళ్లరేవు

మండలంలో శివారు భూములకు సాగునీరందక పంట ఎండిపోతుందని ఆందోళన వ్యక్తం చేస్తూ రైతులు ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వల్లు రాజుబాబు ఆధ్వర్యంలో జాతీయ దహదారిపై మంగళవారం రాస్తారోకో చేయడంతో అధికార యంత్రాంగంలో బుధవారం కదలిక వచ్చింది. తాళ్ళరేవు మండలం లోని పి.మల్లవరం పంచాయతీ పరిధిలోని పత్తిగొంది, గ్రాంటు, రాంజీ నగర్ గ్రామాల్లోని రైతులు సాగునీటి కోసం మంగళవారం ఇరిగేషన్ కార్యాలయానికి వెళ్లిన నేపథ్యంలో అధికారులు లేకపోవడంతో జాతీయ రహదారిపై రాస్తారోకోకు దిగారు. దీనిపై బుధవారం జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.విజయ్ కుమార్, కాకినాడ ఆర్‌డిఒ బి.వి. రమణ బాధిత రైతులు వద్దకు వచ్చారు. ఈ సందర్భంగా రైతులు సూరంపూడి శ్రీనివాస్, పంపన రామకష్ణ, పిల్లి వీరనాగు, పితాని సత్తిబాబు అధికారులతో మాట్లాడారు. పంట ప్రారంభ దశలో సాగునీరు అందక పంట ఎండి పోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. తక్షణం పంటకు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. సందర్భంగా అధికారులు నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపడతామని తెలిపారు. పైనుండి సాగునీరు ఎక్కువ సమయం వచ్చేలా చూడడంతో పాటు క్రాస్ బండలు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామ న్నారు. ఈ సందర్భంగా జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ కుమార్ ధవళేశ్వరం ఇరిగేషన్ సూపరింటెండెంట్ ఇంజ నీర్‌తో మాట్లాడి తాళ్లరేవు మండలానికి వంతుల వారి విధానం పెంచాలని కోరారు. ఈ పరిశీలనలో తహశీల్దార్ పోతురాజు, ఎంపీడీవో అనుపమ, వ్యవసాయ శాఖ ఏవో. ప్రశాంతి, రైతులు బాదం సత్యనారాయణ, రాయుడు వీర్రాజు, పిల్లి శ్రీను, దంగేటి ఉమాశంకర్, గంగిరెడ్డి త్రినాథ్, రెడ్డి సతీష్, ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

కరప మండలంలో బుధవారం అరట్లకట్ట గ్రామంలో సాగునీటి ఎద్దడితో సాగు సమస్య ఎదుర్కొంటున్న పొలాలను రెవెన్యూ వ్యవసాయ , ఇరిగేషన్ శాఖ రైతులతో కలిసి ఆర్‌డిఒ బివి.రమణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో బివి రమణ మాట్లాడుతూ సాగునీటి సరఫరాకు సంబంధించి ప్రస్తుతం ఉన్న మూడంచెల విధానంలో కాకుండా అయిదించెల విధానంలో సాగునీరు సరఫరా చేయాలని. ముఖ్యంగా సాగునీటి ఎద్దడి వల్ల మండల పరిధిలో సుమారు 200 ఎకరాలలో సమస్య ఉన్నదని వ్యవసాయ అధికారులు ఆర్డీవో దష్టికి తీసుకువచ్చారు. సమస్యను తక్షణం కలెక్టర్ కృతికా శుక్లా దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తామని తెలిపారు. ఆయన వెంట తహశీల్దార్ పి.శ్రీనివాసరావు, వ్యవసాయ అధికారి రాజేష్. ఇరిగేషన్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ సుబ్రమణ్యం. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మాచరరావు. తదితరులు పాల్గొన్నారు.



కరప మండలం అరట్లకట్టలో పంట పొలాలను పరిశీలిస్తున్న కాకినాడ ఆర్‌డిఒ రమణ



తాళ్లరేవు మండలం పత్తి గొందిలో రైతులతో మాట్లాడుతున్న వ్యవసాయ శాఖ జెడి విజయ్ కుమార్.

ప్రధాన రహదారుల్లో ఆక్రమణల తొలగింపు

ప్రజాశక్తి - సామర్లకోట

పట్టణంలోని ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్ ఇబ్బందులు అధికమవుతున్న నేపథ్యంలో పెద్దాపురం డిఎస్‌పి మురళీమోహన్ సూచనల మేరకు స్థానిక సీఐ కె.దుర్గారావు పర్యవేక్షణలో పిఠాపురం, పెద్దాపురం ప్రధాన రహదారుల వెంబడి రోడ్డు మార్జిన్‌ల ఆక్రమణలను ట్రాఫిక్ ఎస్ఐ అడపా గరగారావు ఆధ్వర్యంలో ట్రాఫిక్ సిబ్బందిబుధవారం తొలగించారు. మున్సిపల్ కార్యాలయం ఎదురుగా, పెద్దాపురం రోడ్‌లోని విగ్నేశ్వర థియేటర్ నుంచి మఠం సెంటర్ వరకు చేతి వృత్తిదారులు, వ్యాపారులు రోడ్లపై వరకు తాత్కాలిక పందిర్లు వేసి వ్యాపార కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. దీంతో ప్రధాన రహదారుల్లో తరచూ ట్రాఫిక్ స్తంభిస్తూండటంతో రోడ్డు విస్తరణలో భాగంగా ఆక్రమణలు తొలగించారు. పట్టణంలో పలు చోట్ల రోడ్డుకు ఇరువైపులా పార్క్ చేస్తున్న వాహనదారులకు అపరాధ రుసుములు విధించారు. ట్రాఫిక్ ఇబ్బంది కలిగించే విధంగా వ్యాపారులుగానీ, వాహన దారులు గాని ప్రవర్తిస్తే చర్యలు తప్పవని ట్రాఫిక్ ఎస్ఐ గరగారావు హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ గరగారావును ప్రజలు అభినందిస్తున్నారు.



సామర్లకోటలో ఆక్రమణలు తొలగిస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ గరగారావు

28లోగా లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించాలి

ప్రజాశక్తి - ఏలేశ్వరం

విశ్రాంత ఉద్యోగులు విధిగా లైఫ్ సర్టిఫికెట్లు ఈనెల 28 లోగా సమర్పించాలని ప్రత్తిపాడు మండల విశ్రాంతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు ముక్కు సుబ్ర మణ్యం తెలిపారు. ప్రత్తిపాడు ఎస్‌టిఒ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. విశ్రాంత ఉద్యోగులు సర్టిఫికెట్ సమర్పించడంతో పాటు ఈకేవైసీ చేయించుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విశ్రాంతి ఉద్యోగులకు ఇవ్వవలసిన పెండింగ్ పిఆర్‌సి, డిఆర్ బకాయిలు వెంటనే మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు డి.సీతారాం, కార్యదర్శి శేషగిరిరావు, సహాయ కార్యదర్శి బి.ఆదిరాజు, వై.రామం, కోశాధికారి జె.సుబ్బారావు, కార్యవర్గ సభ్యులు ఉన్నారు.



సమన్వయ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ చిన్నరాజప్ప

బాబు పర్యటన జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి - పెద్దాపురం

తూర్పుగోదావరి జిల్లాలో జరిగే టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పర్యటనను టిడిపి నాయకులు, కార్యకర్తలు విజయవంతం చేయా లని ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప పిలుపునిచ్చారు. స్థానిక సుధా కాలనీలోని టిడిపి కార్యాలయంలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజా సూరిబాబు రాజు అధ్యక్షతన జరిగిన సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 14 వ తేదీన జగ్గంపేట,15 న పెద్దాపురం,16 న సామర్లకోట లలో జరిగే రోడ్ షోలలో ఆయన పాల్గొని అనపర్తి చేరు కుంటా రన్నారు. కార్యక్రమానికి సంబంధించి తమ తమ ప్రాంతాలలో ప్రజలు, కార్యకర్తల్లో ప్రచారం నిర్వహించి ఈ కార్యక్రమాల్లో పాల్గొని విజయ వంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో టిడిపి పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు రంది సత్యనారాయణ, తూతిక రాజు, టిడిపి మండల అధ్యక్షులు కొత్తిం వెంకట శ్రీనివాసరావు (కోటి), ఎలిశెట్టి నాని తదితరులు పాల్గొన్నారు.

సామాజిక తనిఖీలకు సహకరించాలి

ప్రజాశక్తి- రౌతులపూడి

గురువారం నుంచి మండల వ్యాప్తంగా ఉపాధి హామీ పథకం అమలుకు సంబంధించి సామాజిక తనిఖీ నిర్వహిస్తున్నందున సామాజిక తనిఖీకి గ్రామస్తులంతా సహకరించాలని ఎంపిడిఓ ఎం.గోవిందు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు.

మాధవపట్నంలో గడపగడపకూ మనప్రభుత్వం



మాధవపట్నంలో186వ రోజు గడప గడపకూలో దొరబాబు

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

విపక్షాల ప్రచారాల ఉచ్చులో పడవద్దని, జగనన్న అన్ని వర్గాల సంక్షేమం లక్ష్యంగా పరిపాలన సాగిస్తున్నారని ఏపీ స్టేట్ హౌసింగు హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, పెద్దాపురం నియోజకవర్గం వైసీపీ ఇన్‌చార్జి దవులూరి దొరబాబు పిలుపు నిచ్చారు. బుధవారం సాయంత్రం సామర్లకోట మండలం మాధవపట్నంలో 186వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో దొరబాబు ఇంటింటికి పాదయాత్రగా వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ కార్యక్రమాలు, చేపడుతున్న అభివృద్ధి పనులను వివరించారు. కార్యక్రమంలో ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు, సామర్లకోట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, మాజీ ఎంపిపి మేడిశెట్టి వీరభద్రం, గ్రామ సర్పంచి మేడిశెట్టి సుగుణమ్మ, ఎంపీటీసీ గుత్తుల కృష్ణార్జునరావు, మేడిశెట్టి దుర్గాదేవి, సీనియర్ వైసీపీ నాయకులు మేడిశెట్టి బుజ్జి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయాల సిబ్బంది, వాలంటీర్‌లు పాల్గొన్నారు.

కాకినాడ కార్పొరేషన్ 24వ డివిజన్‌లో సిటీ ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖర రెడ్డి బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. అన్నమ్మ ఘాటీ అంబేద్కర్ విగ్రహం ప్రాంతంలో కౌడ చైర్పర్సన్ రాగిరెడ్డి చంద్రకళ దీప్తి కుమార్, వైసిపి నగర అధ్యక్షురాలు, మాజీ మేయర్ సుంకర శివప్రసన్న, కమిషనర్ కె.రమేష్, మాజీ డిప్యూటీ మేయర్ మీసాల ఉదయ్ కుమార్ పలువురు అధికారులు, మాజీ కార్పొరేటర్లతో కలిసి ఇంటింటికి వెళ్ళి ప్రజా సమస్యలు తెలుసుకుని, ప్రభుత్వం అమలుచేసిన పథకాల లబ్ధిని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పరిపాలన పట్ల ప్రజల్లో పూర్తి సంతప్తి కనిపిస్తోందన్నారు. వచ్చే ఎన్నికల్లో అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ద్వారంపూడి విజ్ఞప్తి చేశారు.



కాకినాడ 24వ డివిజన్‌లో ఎంఎల్ఎ ద్వారంపూడి పర్యటన



జి.మేడపాడు శిక్షణా తరగతులలో మాట్లాడుతున్న దొరబాబు

సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలి

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

'మా నమ్మకం నీవే జగనన్న" అనే నినాదంతో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజలకు నమ్మకాన్ని కలిగించేలా గృహ సారధులు, సచివాలయ కన్వీనర్లు కషి చేయాలని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ పెద్దాపురం నియోజకవర్గం వైసిపి ఇన్చార్జి దవులూరి దొరబాబు పిలుపునిచ్చారు. బుధవారం సామర్లకోట మండలం జి.మేడపాడు, జి.కొత్తూరు గ్రామ సచివాలయాల పరిధిలో కొత్తగా నియమించిన గృహ సారధులు, సచివాలయ కన్వీనర్ల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా దొరబాబు మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది వార్డు వాలంటీర్, గహ సారధులు, కన్వీనర్లు సమన్వయంతో కలిసి పనిచేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ అర్హులైన ప్రజలందరకు సక్రమంగా అందేలా చూడాల్సిన బాధ్యత ఉందన్నారు. అర్హులై ఉండి ఎవరికైనా పథకాల అందకపోయినా పరకాల చేరవేత్తలు ఇబ్బందులు ఉన్న వెంటనే వాటిని గుర్తించి పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బొబ్బరాడ సత్తిబాబు, మాజీ ఎఎంసి చైర్మన్ మోరంపూడి రంగా, మండల మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు మోరంపూడి రమేష్, గ్రామ సర్పంచి, ఎంపిటీసీలు, సీనియర్ వైసీపీ నాయకుడు ఎలిశెట్టి నరేష్ పాల్గొన్నారు.

పెద్దాపురం మండల పరిధిలోని జె తిమ్మాపురం, కట్టమూరు సచివాలయాల పరిధిలో సచివాలయాల కన్వీనర్లు, గృహ సారథులకు బుధవారం నిర్వహించిన శిక్షణా తరగతులలో ముఖ్యఅతిథిగా హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో జడ్పిటిసి గవరసాన సూరిబాబు, ఎంపిపి పెంకే సత్యవతి, గహసారథిల మండల కన్వీనర్ గోపు మురళి, ఏఎంసీ చైర్మన్ వల్లూరి జ్యోతి, వైసిపి రాష్ట్ర కార్యదర్శి కంటే వీరరాఘవరావు, సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

చెత్తను డ్రెయిన్లలో వేయొద్దని ఎడిసి సూచన




పారిశుధ్య సిబ్బందికి సూచనలు ఇస్తున్న ఎడిసి నాగ నరసింహారావు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు బుధవారం పారిశుధ్య పనులను ఆకస్మిక తనిఖీ చేశారు. జగన్నాధపురం 20వ డివిజన్ పరిధిలోని మేకల కబేళా వెనుక ప్రాంతం, పోర్ట్ ఏరియాల్లో పర్యటించారు. డి-సిల్టేషన్ పనులతో పాటు ఇంటింటికి చెత్త సేకరణలో తడి-పొడి చెత్తను వేరువేరుగా ఇస్తున్నారో లేదో పరిశీలించారు. కొన్నిచోట్ల చెత్తను డ్రైనేజీలలో వేస్తున్న విషయాన్ని గుర్తించారు. ఈ సందర్భంగా ఏడిసి నాగ నరసింహారావు మాట్లాడుతూ చెత్తను డ్రైనేజీలలో వేయడం వల్ల మురికి నీటిపారుదలకు ఆటంకంగా మారి, పారిశుధ్య నిర్వహణకు తీవ్ర అవరోధంగా ఉంటుందన్నారు. దీనివల్ల దోమలు పెరిగి, ప్రజలు అనారోగ్యాల పాలయ్యే ప్రమాదం ఉందన్నారు. పారిశుధ్య సిబ్బంది ఇంటింటికి వచ్చి చెత్త సేకరిస్తున్నప్పుడు రోడ్లపైన, డ్రైన్లలోనూ వేయడం ఏమిటంటూ ఇకపై అలా చేయవద్దని సూచించారు. చెత్తను రోడ్లపైన, డ్రైన్లలోను వేసే వారిపై జరిమానా విధిస్తామని స్పష్టం చేశారు. ప్రజలు కూడా పారిశుధ్య సిబ్బందికి సహకరించాలని, ఈ విషయంలో సచివాలయ ఉద్యోగులు,త సెక్రటరీలు, మేస్త్రిలు ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని సూచించారు. ఆయన వెంట శానిటరీ ఇన్‌స్పెక్టర్ రెడ్డి ఉన్నారు.

కార్టూ'నిజం'



చిన్నప్పుడు స్కూల్లో కడా నేనిన్ని మొట్టికాయలు తిన్లేదు సార్..!!

ఆధార్ శిబిరాలను వినియోగించుకోండి

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ఆధార్‌లో మార్పులు, చేర్పుల కోసం ఈ నెల 10వ తేదీ వరకు ఏర్పాటు చేసిన ప్రత్యేక శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ కె.రమేష్ కోరారు. ఆధార్‌కు మొబైల్ నెంబర్, మెయిల్ అడ్రస్ అనుసంధానం, బయోమెట్రిక్ (ఫొటో, ఐరీష్, వేలిముద్ర) అప్‌డేట్, పేరు, పుట్టిన తేదీల్లో మార్పులు, చిరునామాలో మార్పులు, ఆధార్ డౌన్‌లోడ్ చేసుకోవడం, కొత్తగా ఆధార్ నమోదు వంటి సేవలను ప్రత్యేక శిబిరాల్లో పొందవచ్చునని కమిషనర్ చెప్పారు. కాకినాడ నగరంలోని ఒకటో డివిజన్ నుంచి 5వ డివిజన్ వరకు కృష్ణనగర్‌లోని-2ఎ సచివాలయంలోను, ఆరు నుంచి 12వ డివిజన్ వరకు డైరీఫారం సమీపంలోని 11ఎ సచివాలయం లోను, 14,18,19,20 డివిజన్లకు గోళీలపేటలోని 14 ఎ సచివాలంలోను ఆధార్ సేవలు ఉంటాయన్నారు. 15,16,17,25,26 డివిజన్లకు యానాంలో రోడ్డులోని 15ఎ సచివాలయంలోను,. 21 నుంచి 24 డివిజన్ల వరకు చిన మార్కెట్ సమీపంలోని 21ఎ సచివాలయంలోను, 27నుంచి 29 డివిజన్ల వరకు యాళ్ళవారివీధిలోని 28బి సచివాలయంలోను ఏర్పాటు చేశామన్నారు. 30,35,36, 37 డివిజన్లకు సంబంధించి జగన్నాథపురం సమీపంలోని 30 బి సచివాలయంలోను, 13,31,32,33,34 డివిజన్లకు బ్యాంక్‌పేటలోని 32ఎ సచివాలయంలోను ఆధార్ సేవలు లభిస్తాయన్నారు. అలాగే 38 నుంచి 43వ డివిజన్ వరకు గాంధీనగర్ 38ఎ సచివాలయంలోను, 44 నుంచి 50వ డివిజన్ వరకు గైగోలుపాడు 50బి సచివాలయంలోను ఆధార్ ప్రత్యేక శిబిరాలు కొనసాగుతాయన్నారు. ఆయా సేవలకు సంబంధించి నిర్ణీత సొమ్ము చెల్లించాల్సి ఉంటుందని కమిషనర్ రమేష్ స్పష్టం చేశారు.

సామర్లకోట మున్సిపాలిటీలో పందుల పట్టివేత

ప్రజాశక్తి - సామర్లకోట

మున్సిపాలిటీ పరిధిలో అన్ని వార్డుల్లో విచ్చలవిడిగా రోడ్లపై తిరిగే ప్రజలకు హాని కలిగించే పందులను పట్టుకుని దూర ప్రాంతాలకు తరలించే కార్యక్రమాన్ని బుధవారం మున్సిపల్ అధికారులు చేపట్టారు. మున్సిపల్ చైర్ పర్సన్ గంగిరెడ్డి అరుణ, వైస్ చైర్మన్ ఊబా జాన్ మోజేష్ ల పర్యవేక్షణలో తెల్లవారుజాము 3గంటల నుంచి సాయంత్రం వరకు సుమారు 300 పందులను పట్టుకున్నారు. ఖమ్మం జిల్లాలో జంగారెడ్డిగూడెం నుంచి పందులను పట్టుకునే ప్రత్యేక బందాలను రప్పించి వలల సహాయంతో పందులను పట్టుకున్నారు. జంగారెడ్డిగూడెం పరిసర ప్రాంతాల్లోని అటవీ ప్రాంతాల్లో వదిలి పెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్,. వైస్ చైర్మన్ లు మాట్లాడుతూ సామర్లకోట మున్సిపాలిటీ పరిధిలో పందుల పెంపకం దారులకు పలుమార్లు సమావేశాలు నిర్వహించి రెండు నెలలపాటు వారికి గడువు కూడా ఇచ్చామ న్నారు. పట్టణానికి దూరంగా పందులను తరలించుకుంటామని హామీ ఇచ్చి కూడా పందుల యజమానులు అధికారులు హెచ్చరికలను బేఖాతరు చేసిన కారణంగా అన్ని వార్డుల్లో వార్డు కౌన్సిలర్ల సమక్షంలో ఈ పందుల నిర్మూలన కార్యక్రమాన్ని చేపట్టామన్నారు. అయితే పట్టుకున్న పందులు విలువ లక్షల్లోనే ఉంటుందని అంచనా వేస్తున్నారు. కార్యక్రమంలో మున్సిపల్ శానిటరీ ఇన్చార్జి ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు, స్థానిక సీఐ దుర్గాప్రసాద్ ఎస్ఐ టి.సునీత ఆధ్వ ర్యంలో 35మంది పోలీసుల బందోబస్తు మధ్య పందులను పట్టి బంధించారు.



పందులను పట్టుకుంటున్న ప్రత్యేక బృందం



కాండ్రకోట నూకాలమ్మ ఆలయం వద్ద వేలం పాట నిర్వహిస్తున్న అధికారులు

వేలంతో రూ.47 లక్షల ఆదాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

ఈ ఏడాది ఉగాది నుండి ప్రారంభమయ్యే పెద్దాపురం మండలం కాండ్రకోట నూకాలమ్మ అమ్మవారి జాతర సందర్భంగా ఆలయంలో వివిధ అమ్మకాలు, సేవలకు సంబంధించి బుధవారం ఆలయంలో నిర్వహించిన వివిధ వేలం పాటల ద్వారా రూ 47,04,000 ఆదాయం సమకూరనున్నట్టు ఆలయ ఇఒ నాగమల్లేశ్వరరావు తెలిపారు. దేవస్థానం చైర్మన్ గవరసాన వీరాస్వామి, జడ్‌పిటిసి గవరసాన సూరిబాబుల సమక్షంలో ఈ వేలం పాటలు నిర్వహించా రన్నారు. కొబ్బరి చెక్కలు తీసుకునేందుకు రూ 4,51,000, అమ్మవారికి వచ్చిన చీరలు తీసుకునేందుకు రూ 10,72,000, తల నీలాలు పోగు చేసు కునేందుకు రూ.7,80,000, కోళ్లు మేకలు తీసుకునేందుకు రూ.1,50,000, చేతి కంకణాలు, ఫోటోలు అమ్మకానికి సంబంధించి రూ.3,61,000, ఆలయంలో కోడి టిక్కెట్ల పాట ద్వారా రూ 18,90,000 ఆదాయం సమకూరుతుందన్నారు.

ప్రజాశక్తి
www.prajasakti.com

నేరాలు ఘోరాలు


కేసు వివరాలు తెలుపుతున్న సిఐ దుర్గాప్రసాద్

మానసిక వికలాంగురాలిపై లైంగిక దాడి కేసులో నిందితుడు అరెస్టు

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్
సామర్లకోట మండలం వేట్లపాలెంలో 32 ఏళ్ల మానసిక వికలాంగురాలిపై లైంగిక దాడికి పాల్పడి గర్భవతిని చేసిన కేసులో బాధితురాలి తల్లి ఫిర్యాదు మేరకు అదే గ్రామానికి చెందిన నిందితుడు నక్కిరెడ్డి అప్పన్న (56)ను అరెస్టు చేసినట్లు సిఐ కె.దుర్గాప్రసాద్ రావు తెలిపారు. ఈ మేరకు బుధవారం రాత్రి సామర్లకోట పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన నిందితుని ప్రవేశపెట్టి వివరాలు వెల్లడించారు. వికలాంగ యువతి కుటుంబం అద్దెకు వుంటున్న ఇంట్లోనే పక్కన అద్దెకు ఉంటున్న నిందితుడు అప్పన్న ఈ లైంగిక దాడికి పాల్పడ్డాడని, తమ కుమార్తె అయిదు నెలల గర్భవతి అని నిర్ధారణ చేయగా బాధితురాలి తల్లి పోలీసులను ఆశ్రయించడంతో, బుధవారం సాయంత్రం వేట్లపాలెం చల్లాయమ్మ పేట శ్మశాన వాటిక చెరువు గట్టు వద్ద నిందితుడు అప్పన్నను అరెస్టుచేసినట్లు సిఐ తెలిపారు. అప్పన్న వివాహం అయ్యి భార్య చనిపోగా, ఇద్దరు సంతానంలో కుమార్తెకు పెళ్లి చెయ్యగా, కొడుకు ఎక్కడ పనిచేసుకుంటున్నాడని, భార్య చనిపోవడంతో అప్పన్న ఒక్కడే వేట్లపాలెంలో నివాసం ఉంటున్నట్లు చెప్పారు. ఈ కేసు రిమాండు నిమిత్తం అప్పన్నను శుక్రవారం ఉదయం కాకినాడ స్పెషల్ మొబైల్ కోర్టుకు తరలిస్తున్నారు. సమావేశంలో ఎస్ఐ బి సునీత, సిబ్బంది పాల్గొన్నారు.

తుపాకీతో ఇద్దరి అరెస్టు

ప్రజాశక్తి -యు. కొత్తపల్లి
పక్షుల వేటకి తుపాకీతో వెళుతున్న ఇద్దరు వ్యక్తులను కొత్తపల్లి పోలీసులు బుధవారం అదుపులో తీసుకున్నారు. పిఠాపురం మండలం చిత్రాడ గ్రామానికి చెందిన సికోలు దుర్గాప్రసాద్, పీతల గణేష్ ద్విచక్ర వాహనంపై పక్షుల వేటకి తుపాకితో బీచ్ రోడ్డు మీదుగా వెళుతుండగా వాహనాల తనిఖీల్లో భాగంగా పోలీసులు ద్విచక్ర వాహనం, తుపాకీ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రామలింగేశ్వర్ తెలిపారు.

యువకుని ఆత్మహత్య

ప్రజాశక్తి - సీతానగరం
సీతానగరం లంకూరులో బుధవారం యువకుడు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఇలా ఉన్నాయి. బూలా గౌతమ్ (20) దురలవాట్లకు బానిసవడంతో తల్లి మందలించింది. దీంతో క్షణికావేశంలో చీరతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. పోలీసులకు సమాచారం అందించడంతో పోస్టుమార్టం నిమిత్తం రాజమండ్రి ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు నమోదు చేశారు.

నిద్ర మాత్రలు మింగిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి - ఉండ్రాజవరం
నిద్ర మాత్రలు మింగిన వ్యక్తి మతి చెందినట్లు ఎస్ఐ కె.రామారావు బుధవారం తెలిపారు. మతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పాలంగి గ్రామానికి చెందిన వి.శ్రీనివాసరాజు (45) అనారోగ్య కారణంగా తరచుగా నిద్ర మాత్రలు వినియోగిస్తుంటాడు. మోతాదుకు మించి మాత్రలు మింగిన అతడు తణుకు ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ మతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. మతునికి భార్య, కుమార్తె ఉన్నారు. భార్య స్రవంతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మతిగా కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

రైల్వే స్టేషన్లో డాగ్‌స్క్వాడ్ ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి - సామర్లకోట
స్థానిక రైల్వే జంక్షన్లో గంజాయి అక్రమ రవాణా, ఇతర అసాంఘిక కార్య కలాపాల నివారణకు గాను బుధవారం రైల్వే ఉన్నత అధికారులు, డాగ్ స్క్వేడ్ సహాయంతో తనిఖీలు చేపట్టారు. రైల్వే డిసి కుమార్ విశ్వజిత్, రైల్వే ఎస్‌పి విశాల్ గున్నీల ఉత్తర్వుల మేరకు రాజమండ్రి డిఎస్‌పి విఎస్ నాగేశ్వరరావు ఆదేశాలతో కాకినాడ ఇన్‌స్పెక్టర్ డి.రామారావు ఆధ్వర్యంలో ఈ తనిఖీలను సుమారు గంటకు పైబడి నిర్వహించారు. స్టేషన్లోని 1, 2, 3 ప్లాట్‌ఫారాలతో పాటు పార్సిల్ కార్యాలయం, వాహనాలు పార్కింగ్ ప్రాంతంలోనూ, అన్ని స్టేషన్ పరిసరాల్లోనూ, రైళ్లలో ప్రయాణికుల వద్ద డాగ్ స్క్వేడ్ సహాయంతో ఈ తనిఖీలను కొనసాగించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ రామారావు మాట్లాడుతూ రైల్వే స్టేషన్ల కేంద్రంగా గంజాయి రవాణా జరుగుతున్నట్టు వస్తున్న సమాచారాలపై రైల్వే ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు ఈ తనిఖీలు చేపడుతున్నట్లు చెప్పారు అలాగే ఇతర అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ఈ తనిఖీల్లో అన్ని కోణాల్లోనూ పరిశీలనలు జరుపుతున్నట్టు చెప్పారు. కాగా ప్రయాణికులు ఎవరికైనా ఎవరి మీద అయినా అనుమానాలు వ్యక్తం అయితే స్థానిక స్టేషన్ మాస్టర్‌కు గాని, ఆర్‌పిఎఫ్, జిఆర్‌పి పోలీసులకు కానీ సమాచారం అందించాలని, అలా సమాచారం అందించిన ప్రయాణికులు వివరాలు ఆయన చెప్పారు. సమాజ శ్రేయస్సు కోసం ప్రతివారు భాగస్వాములై తమకు సహకరించాలని ఆయన తెలిపారు. ఈ తనిఖీల్లో స్టేషన్ మేనేజర్ రమేష్, ఆర్‌పిఎఫ్ ఎస్ఐ బి లోవ రాజు, పార్సిల్ కార్యాలయాధికారి ఎంఎస్ ఆర్ మూర్తి, కాకినాడ బీడీ టీం ఇన్చార్జ్ ఏబివిఎస్ఎన్ వర్మ, హెచ్‌సి విఎస్‌వి రామకృష్ణ, పిసి శ్రీనివాస్, డాగ్ ఇన్‌చార్జ్ అర్జున్, స్థానిక స్టేషన్ ఆర్‌పిఎఫ్, జిఆర్‌పి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.


రైల్వే స్టేషన్ పరిధిలో తనిఖీలు చేస్తున్న డాగ్ స్క్వాడ్

ప్రశ్నించే తత్వంతో చైతన్యం

ప్రజాశక్తి - పెద్దాపురం
ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవటం ద్వారా మానసిక చైతన్యం పెంపొందు తుందని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు జె.సంతోషి అన్నారు. యువ చైతన్య సేవాసమితి, నెహ్రూ యువ కేంద్రం,జిల్లా క్రీడా మంత్రిత్వ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక సాగర్ కళాశాలలో మూడు రోజులపాటు నిర్వహించిన యువజన శిక్షణా తరగతులు బుధవారం సాయంత్రంతో ముగిశాయి. వైసిఎస్ ఎస్ అధ్యక్షులు నల్లా లీలా వినోద్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సభలో ఆమె మాట్లాడారు. ప్రతి ఒక్కరు ప్రశ్నించే తత్వాన్ని పెంచుకుని తమకు తెలియని అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. నెహ్రూ యువ కేంద్రం డివైఓ అమృతేశ్వర్ మాట్లాడుతూ శిక్షణా తరగతుల ద్వారా నేర్చుకున్న అంశాలపై నిరంతర ఆచరణాత్మకత ఉండాలన్నారు. వైపిడి పోకల మణిమాల మాట్లాడుతూ మూడవ రోజు స్థానిక ప్రభుత్వా సుపత్రిలో స్టాఫ్ నర్స్‌ల ఆధ్వర్యంలో ప్రాథమిక చికిత్సా విధానంపై అవగాహన కల్పించారు. అనంతరం శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు అందజేశారు. సభలో కళాశాల కరస్పాండెంట్ పి శ్రీదేవి, కార్యదర్శి రాధా శ్రావణి తదితరులు పాల్గొన్నారు.


మాజీ ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజుకు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

ఘనంగా మాజీ ఎంఎల్ఎ దాట్ల పుట్టిన రోజు

ప్రజాశక్తి - తాళ్లరేవు
తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ముమ్మిడివరం మాజీ ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు పుట్టినరోజు సందర్భంగా బుధవారం తాళ్ళరేవు మండలం ఇంజరం శివాలయంలో కవల కోటేశ్వరరావు ఆధ్వర్యంలో 18 రకాల పండ్ల రసాల తో అభిషేకాలు నిర్వహించారు. . ఈ సందర్భంగా నాయకులు కార్యకర్తలు దాట్ల సుబ్బరాజుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి తెలుగు యువత రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ధూళిపూడి వెంకటరమణ, వేగేశ్న భాస్కర రాజు, వుంగరాల వెంకటేశ్వరరావు, టేకుమూడి లక్ష్మణరావు, ఆకెళ్ళ నాగేశ్వరావు, కాట్రు వీరేశ్వరరావు, రేలంగి శ్రీకాంత్, భైరవమూర్తి, అప్పారావు, నాని, అంజి, మహేంద్ర, శ్రీనురాజు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో 'అఖిల్' విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి - కాకినాడ
స్థానిక భానుగుడి శాంతినగర్ అఖిల్ జూనియర్ కళాశాల విద్యార్థి కర్రి శివప్రసన్న రాష్ట్రస్థాయి పోటీలలో ప్రథమ బహుమతి సాధించాడు. ఇటీవల కడపలో జరిగిన స్వాప్ హాకీ రాష్ట్రస్థాయి పోటీలలో కాకినాడ జిల్లాకు సంబంధించిన టీం ప్రథమ స్థానం సాధించిందని, ఆ టీంలో తమ కళాశాల విద్యార్థి పాలుపంచుకోవడం గర్వంగా ఉందని కళాశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ ఎ.సూర్యనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి శివప్రసన్నను సూర్య నారాయణ అభినందించారు.


ప్రసన్నను అభినందిస్తున్నసూర్యనారాయణ

అరటి నారతో అధికాదాయం

ప్రజాశక్తి - ఏలేశ్వరం
మహిళలు శిక్షణ తీసుకుని అరటినారతో అధికాదాయం పొందాలని తిరుమాలి గ్రామ సర్పంచ్ సూతి వీర కష్ణ ప్రసాద్ పిలుపునిచ్చారు. తిరుమాలిలో క్రియేటివ్ స్వచ్ఛంద సంస్థ సహకారంతో మహిళలకు ఇస్తున్న వివిధ వస్తువుల తయారీపై శిక్షణ శిబిరాన్ని ఆయన బుధవారం ప్రారంభించారు. నాబార్డ్ డీడీఎం డాక్టర్ వైఎస్ నాయుడు మాట్లాడుతూ అరటి నారతో వివిధ ఉత్పత్తులు తయారీపై మహిళలకు 15 రోజులు శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. అరటి ఉత్పత్తులతో కేకు, అరటి చిప్స్, అరటి పౌడర్ తయారీ, అరటి నారతో అల్లికలపై శిక్షణ ఇస్తారన్నారు. మండల కోఆప్షన్ సభ్యులు పసల నాగేశ్వరరావు, క్రియేటివ్ సంస్థ కార్యదర్శి మల్ల నాగేశ్వరరావు, డిఆర్‌డిఎ డిపిఎం పద్మావతి, ఎపిఎం సత్య ప్రసాద్, ట్రైనర్స్ మూర్తి, మంగతాయారు పాల్గొన్నారు.

జగనన్న గృహ నిర్మాణాల పరిశీలన

ప్రజాశక్తి-గండేపల్లి
మురారిలో జగనన్న కాలనీలో గృహ నిర్మాణాలను జడ్‌పి సీఈవో ఎన్ వివి సత్యనారాయణ పరిశీ లించారు. మురారిలో సుమారు 299 మంజూరు అయ్యాయని వాటిలో 105 పూర్తిగా అయ్యాయని మరో 102 గృహాల నిర్మాణం చేపట్టవలసి ఉందన్నారు. మండలం ఉన్న లేఔట్లకు సంబంధించి గృహ నిర్మాణాలను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎంపిపి చలగల దొరబాబు గ్రామ ఉపసర్పంచ్ జాస్తి వసంత్ ఎంపిడిఒ రామన్, పంచాయతీ కార్యదర్శి పోతుల శిరీష, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఎపిఎం అసభ్య ప్రవర్తన
-బాధితురాలి బంధువుల దేహశుద్ధి

ప్రజాశక్తి -యు. కొత్తపల్లి
యానిమేటర్ పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన ఎపిఎంకు యానిమేటర్ బంధువులు దేహశుద్ధి చేశారు. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు. మండలంలో పొన్నాడ పంచాయతీ సీలంవారి పాలేనికి చెందిన యానిమేటర్ పట్ల ఎపిఎం మంగళవారం సాయంత్రం అసభ్యకరంగా ప్రవర్తించాడు. విషయం తెలుసుకున్న ఆమె బంధువులు బుధవారం కొత్తపల్లి డ్వాక్రా సంఘ కార్యాలయం వద్దకు వచ్చిన ఎపిఎంను పట్టుకుని చితకొట్టారు. అతని ద్విచక్ర వాహనాన్ని ధ్వంసం చేశారు. దీంతో ఎపిఎం అక్కడ నుంచి పరారైనట్లు స్థానికులు తెలిపారు. మహిళ సెల్ ఫోన్‌కి అసభ్యకరంగా మెసేజ్‌లు పెట్టడం, ఆఫీస్‌కి వస్తే సంతకాలు నేను పెడతాను, నువ్వు బాగున్నావు అని చెయ్యి పట్టుకోవడం వంటి చర్యలకు పాల్పడేవాడని కుటుంబ సభ్యులు తెలిపారు. అయితే దీనిపై ఎలాంటి ఫిర్యాదు రాలేదని పోలీసులు తెలిపారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

ప్రజాశక్తి - ఏలేశ్వరం
ఎరువుల విక్రయంలో అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పెద్దాపురం వ్యవసాయ సంచాలకులు ఎన్.దివ్య కుమార్ హెచ్చరించారు. ఈ మేరకు ఆయన ఏలేశ్వరంలో ఎరువుల దుకాణాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఎరువులు అధిక ధరలకు విక్రయించినా, నకిలీ, నాణ్యతలేని ఎరువులు విక్రయించిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. దాళ్వా సాగుకు అవసరమైన ఎరువులు దుకాణదారులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. విత్తనాలు ఎరువులు పురుగు మందులు కొనుగోలు చేసిన రైతులకు విధిగా రసీదు ఇవ్వవలసిన బాధ్యత దుకాణదారులపై ఉందన్నారు. ఆయనవెంట మండల వ్యవసాయ అధికారి బి జ్యోతి ఉన్నారు.

రామాయంలో ఎంఎల్ఎ పొన్నాడ పూజలు

ప్రజాశక్తి - తాళ్లరేవు
పి.మల్లవరం పంచాయతీ పత్తిగొందిలో కుడుపూడి శివన్నారాయణ పునర్నిర్మిస్తున్న కోదండ రామాలయం పూజల్లో ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ కర్త కుడుపూడి శివన్నారాయణ విలేకరులతో మాట్లాడారు. గురువారం ఉదయం 8: 51 గంటలకు విగ్రహ ప్రతిష్ఠ జరుగుతుందన్నారు. అనంతరం జరిగే అన్నదాన కార్యక్రమంలో ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

సాయి కుటుంబానికి జ్యోతుల నెహ్రూ పరామర్శ

ప్రజాశక్తి - గండేపల్లి
గండేపల్లిలో ఇటీవల మృతిచెందిన ఉప్పలపాటి సాయి కుటుంబాన్ని, ఆయన సోదరుడు ఉప్పలపాటి రాంబాబును, ఉప్పలపాటి గోపాల కృష్ణను మాజీ ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ, మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహన రావు, జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు మారిసెట్టి భద్రం, తాళ్లూరు సీనియర్ నాయకులు పాలచర్ల సత్యనారాయణలు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

ఆచూకీ తెలపండి

ప్రజాశక్తి - ఏలేశ్వరం
మండలంలోని యర్రవరం గ్రామానికి చెందిన బంటుపల్లి దుర్గ గత నెల 23వ తేదీన తన భార్యను తీసుకొస్తానని కిర్లంపూడి మండలం బూరుగుపూడి వెళ్లి కనిపించకుండా పోయాడని అతను ఆచూకీ తెలిస్తే వెంటనే తెలపాలని ఏలేశ్వరం ఎస్ఐ జి.సతీష్ కోరారు. ఈ సందర్భంగా ఆయన విడుదల చేసిన ప్రకటనలో యర్రవరానికి చెందిన బంటుపల్లి దుర్గ (26)కనిపించకుండా పోయాడని అతని భార్య ఫిర్యాదు చేసిందని తెలిపారు. దుర్గ 5 అడుగుల 5 అంగుళాలు ఉండి చామనచాయిలో ఉంటాడన్నారు. వివరాలు తెలిసినవారు ఏలేశ్వరం ఎస్ఐ 9440904835, ప్రత్తిపాడు సీఐ 9440796530 నంబర్లకు తెలియచేయాలని ఆయన కోరారు.


బంటుపల్లి దుర్గ

పేకాట శిబిరంపై దాడి

ప్రజాశక్తి - సామర్లకోట
స్థానిక పాత్రుల పేటలో నిర్వహిస్తున్న పేకాట నిర్వహిస్తున్నారని సమాచారంతో బుధవారం రాత్రి పోలీసులు దాడి చేశారు. పేకాట ఆడుతున్న ఏడుగురిని అదుపులోకి తీసుకుని, వారి నుండి రూ.6,750 నగదును స్వాధీనం చేసుకున్నట్లు సిఐ దుర్గ ప్రసాద్ తెలియజేశారు. ఈ దాడుల్లో ఎస్ఐ సునీత, సిబ్బంది పాల్గొన్నారు.

పేరు మార్పు

మహమ్మద్ జమీలా ఖానం, భర్త : మహమ్మద్ అజాజ్ అలీఖాన్, వయస్సు : 47 సం.లు, నివాసం : డి.నెం.2-8-2, బుక్కాపేట రోడ్డు, నిడదవోలు, నిడదవోలు మండలం, తూ.గో.జిల్లా అను నేను నా యొక్క పాస్‌పోర్ట్ **(నెం.హెచ్.7717703)** నందు నా పేరు **మహమ్మద్ జమీలా ఖానం బదులుగా జమీలా ఖానం** అని తప్పుగా ఉన్నది. కావున సంబంధిత అధికారులు నాపేరును ఆధార్ మరియు పాన్ కార్డుల ప్రకారం **మహమ్మద్ జమీలా ఖానం** గా మార్చవలసినదిగా కోరుచున్నాను.

IN THE COURT OF THE V ADDITIONAL JUNIOR CIVIL JUDGE :: KAKINADA
O.S. No. 170 of 2021
Between:
PAILA NAGESWARA RAO ...Plaintiff
and
1) Smt. AKULA SUNITHA
2) AKULA SATYANARAYANA ...Defendants
To :
1) Smt. Akula Sunitha,
W/o. A.V. Phani Kumar (Late),
Hindu, Aged 40 Years,
Beside D.No. 3-159/2,
Ganga Nagar, Vakalapudi Village,
Kakinada Rural Mandal.

పై నెంబరు దావా గ్రంథం నందు 1వ ప్రతివాది అయిన మీకు ఎన్నిసార్లు శ్రీ కోర్టువారు నుండి సమన్లు పంపించిననూ పుచ్చుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. కావున సదరు 1వ ప్రతివాది అయిన మీరు **ది. 13-02-2023వ తేదీన ఉదయం గం. 10-30 ని॥లకు** పైన ఉదహరించిన శ్రీ కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ, మీ ప్లీడరు గారి ద్వారా గానీ హాజరు అయ్యి మీకు ఎటువంటి ఆక్షేపణలు ఉన్న శ్రీ కోర్టువారికి తెలియపరుచుకొనవలెను. లేని ఎడల శ్రీ కోర్టువారు మీ పరోక్షమునందు విచారించి తీర్మానము చేయుదురు అని యిందుమూలముగా తెలియజేయడమైనది.

పలివెల వెంకటేశ్వరరావు, B.Com., B.L.,
అడ్వకేట్, డో.నెం. 1-12-5, మిలిటరీ రోడ్,
కాకినాడ. భానుగుడి జంక్షన్ దగ్గర, కాకినాడ.
ది.06-2-2023 సెల్: 98488 48152

మహారాజశ్రీ 10వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టు మరియు SC, ST కోర్టు, రాజమహేంద్రవరం
M.V.O.P. No. 116/2019
Between:
1. Rokkam Suguna and another as name is Rokkam Madhavi (2nd petitioner being minor rep. by her mother/1st petitioner as guardian) ***...Petitioners***
AND
P.Samu Sivarao @ Bobby & others ***...Respondents***
R-2: M.Srinivas, S/o. V.V.S.S.V. Acharyulu, Hindu, age 40 years, Owner of Hero Honda bike bearing No. AP 16 AH 6501, R/o. P&T Colony, Rajamahendravaram, R.J.C.J. ***...2nd Respondent***

పై నంబరు M.V.O.P. లో 2వ రెస్పాండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 28-2-2023 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై O.P. లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు O.P. ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
బి.వి.రమణరావు
ఆర్.మైథిలి
రాజమండ్రి
08-2-23 అడ్వకేట్స్, రాజమండ్రి

IN THE COURT OF THE V ADDITIONAL JUNIOR CIVIL JUDGE :: KAKINADA
I.A. No. 36 of 2021
in O.S. No. 170 of 2021
Between:
PAILA NAGESWARA RAO ...Petitioner / Plaintiff
and
1) Smt. AKULA SUNITHA
2) AKULA SATYANARAYANA ...Respondents / Defendants
To :
1) Smt. Akula Sunitha,
W/o. A.V. Phani Kumar (Late), Hindu, Aged 40 Years, Beside D.No. 3-159/2, Ganga Nagar, Vakalapudi Village, Kakinada Rural Mandal.

పై నెంబరు దావా గ్రంథం నందు 1వ రెస్పాండెంట్ అయిన మీకు ఎన్నిసార్లు శ్రీ కోర్టువారు నుండి సమన్లు పంపించిననూ పుచ్చుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. కావున సదరు 1వ రెస్పాండెంట్ అయిన మీరు **ది. 13-02-2023వ తేదీన ఉదయం గం. 10-30 ని॥లకు** పైన ఉదహరించిన శ్రీ కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ, మీ ప్లీడరు గారి ద్వారా గానీ హాజరు అయ్యి మీకు ఎటువంటి ఆక్షేపణలు ఉన్న శ్రీ కోర్టువారికి తెలియపరుచుకొనవలెను. లేని ఎడల శ్రీ కోర్టువారు మీ పరోక్షమునందు విచారించి తీర్మానము చేయుదురు అని యిందుమూలముగా తెలియజేయడమైనది.

పలివెల వెంకటేశ్వరరావు, B.Com., B.L.,
అడ్వకేట్, డో.నెం. 1-12-5, మిలిటరీ రోడ్,
కాకినాడ. భానుగుడి జంక్షన్ దగ్గర, కాకినాడ.
ది.06-2-2023 సెల్: 98488 48152

'మలబార్' స్కాలర్‌షిప్‌నకు 46 మంది ఎంపిక

ప్రజాశక్తి - మండపేట
బాలిక విద్యను ప్రోత్సహించడానికి మలబార్ గోల్డ్ అందిస్తున్న స్కాలర్‌షిప్‌నకు స్థానిక శ్రీ వేగుళ్ల సూర్యారావు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 46 మంది విద్యార్థులు ఎంపికయ్యారని అధ్యాపకులు సువర్ణకుమార్ తెలిపారు. బుధవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. జిల్లాలోనే అత్యధికంగా ఈ కళాశాల నుంచి విద్యార్థులు ఎంపికయ్యారన్నారు. ఒక్కో విద్యార్థికి రూ.10 వేలను మలబార్ గోల్డ్ స్కాలర్‌గా అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా మలబార్ గోల్డ్ ప్రతినిధులకు అధ్యాపకులు గంగాధర్, ఇవి.సత్యనారాయణ కృతజ్ఞతలు తెలిపారు.


స్కాలర్‌షిప్‌కు ఎంపికైన విద్యార్థులు

ధర్మకర్తల మండలిలో స్థానం పట్ల హర్షం

ప్రజాశక్తి - ఆలమూరు
రాష్ట్రంలో దేవాదాయ శాఖలో ధర్మ కర్తలుగా ప్రతిబోర్డులో నాయి బ్రాహ్మణులను నియమించేందుకు గవర్నర్ ప్రత్యేక ఆర్డినెన్స్‌ను జారీ చేయడం పట్ల నాయీ బ్రాహ్మణులు హర్షం వ్యక్తం చేశారు. ధన్వంతరి నాయి బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు సుందరిపల్లి గోపాలకృష్ణ పిలుపు మేరకు మండల నాయి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో చింతలూరు నూకాంబిక అమ్మవారి ఆలయం వద్ద సిఎం జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమానికి పెదపళ్ల సొసైటీ అధ్యక్షులు నెక్కంటి బుజ్జి, ఎపిపి నామాల శ్రీను ముఖ్యఅతిథులుగా హాజరై మాట్లాడారు. బిసి వర్గానికి అవకాశం ఇవ్వడం హర్షణీయమన్నారు.


మాట్లాడుతున్న వైసిపి నాయకులు

పాస్‌పోర్టు పడిపోయినది

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండపేట మండలంలోని ఏడిద సావరానికి చెందిన కాండ్రేగుల లక్ష్మి గణేష్‌కుమార్, S/o. సత్యనారాయణ (లేటు)కు చెందిన పాస్‌పోర్టు 06-02-2023వ తేదీన ఏడిద నుంచి మండపేట వస్తుండగా మార్గమధ్యలో పడిపోయినది. పాస్‌పోర్టు నెంబర్ **M3561930.** దొరికినవారు ఈక్రింది చిరునామాకు అందజేయగలరు.

కాండ్రేగుల లక్ష్మి గణేష్‌కుమార్
S/o. సత్యనారాయణ (లేటు)
డోర్ నెం. 15-293, వినాయకుడి గుడి వీధి
ఏడిద సావరం, మండపేట-533308
డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్: 9000144484

నోటీసు
మహారాజశ్రీ కొవ్వూరు 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. No. 122/2022
Between:
1. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, మెయిన్‌బ్రాంచి, కొవ్వూరు తరుపున బ్రాంచి మేనేజర్ **-వాది**
మరియు
1. పైలా దుర్గాప్రసాద్,
తండ్రి: సత్యనారాయణ,
డోర్ నెం. 8-10-11, శ్రీ కృష్ణచైతన్య నగర్,
కొవ్వూరు, కొవ్వూరు మండలం,
తూ॥గో॥జిల్లా 534 350. **-ప్రతివాది**

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు పంపించుచున్ననూ వాటిని మీరు తీసుకొనకుండా ఉద్దేశ్యపూర్వకంగా నిలువరించుచున్నారు. కావున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం **ది. 10-02-2023వ తేదీ ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి సమక్షమున స్వయంగా హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల పరోక్షమున తీర్మానించబడును.
వాయిదా తేది: 10-02-2023
మద్దిపాటి శ్రీనివాస్
స్థలం: కొవ్వూరు అడ్వకేట్, కొవ్వూరు
తేది:08-2-2023 సెల్: 8500525965

నోటీసు
మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. No. 112/2022
Between:
1. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, మెయిన్‌బ్రాంచి, కొవ్వూరు తరుపున బ్రాంచి మేనేజర్ **-వాది**
మరియు
1. కొచ్చర్లకోట ఉష, భర్త: లేటు సుబ్రహ్మణ్యం, డోర్ నెం. 3-92/1, ఆరికిరేవుల గ్రామం, కొవ్వూరు మండలం, తూ॥గో॥జిల్లా, ప్రస్తుతం గాజులవారి వీధి, కొవ్వూరు, కొవ్వూరు మండలం, తూ॥గో॥జిల్లా 534350. **-ప్రతివాది**

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు పంపించుచున్ననూ వాటిని మీరు తీసుకొనకుండా ఉద్దేశ్యపూర్వకంగా నిలువరించుచున్నారు. కావున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం **ది. 13-02-2023వ తేదీ ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి సమక్షమున స్వయంగా హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియజేసుకొనవలెను. లేని యెడల పరోక్షమున తీర్మానించబడును.
వాయిదా తేది: 13-02-2023
మద్దిపాటి శ్రీనివాస్
స్థలం: కొవ్వూరు అడ్వకేట్, కొవ్వూరు
తేది:08-2-2023 సెల్: 8500525965

ఘనంగా గంధోత్సవం

ప్రజాశక్తి - అమలాపురం
హజరత్ ఇమామ్ అలీ పుట్టినరోజును పురస్కరించుకొని గంధోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. 12వ వార్డులో గల ఆస్తానే అబ్బాసియా పీర్ల పంజా నుంచి గంధాన్ని ముమ్మిడివరం గేట్ పెద్ద మసీదు దగ్గర ఉన్న పీర్ల పంజా వరకు ఊరేగింపుగా తెచ్చారు. అనంతరం ఒడిశా నుంచి వచ్చిన మత గురువు మహ్మద్ హైదర్ అలీ పుట్టినరోజు విశిష్టతను వివరించారు. పంజా అధ్యక్షులు మహ్మద్ నిసార్ హుస్సేన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సెక్రటరీ మహ్మద్ కర్రారు హుస్సేన్, అమీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సర్టిఫికెట్ల అందజేత

ప్రజాశక్తి - మండపేట
స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న పి.దేవిశ్రీప్రసాద్, కె.లలిత నన్నయ విశ్వవిద్యాలయం తరపున కబడ్డీ, హ్యాండ్‌బాల్ జట్లకు ప్రాతినిథ్యం వహించారు. వీటికి సంబంధించిన సర్టిఫికెట్లను ప్రిన్సిపల్ టికెవి.శ్రీనివాసరావు, పీడీ ఎన్.వీరాంజనేయులు బుధవారం విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరిన్ని విజయాలు సొంతం చేసుకోవాలని కళాశాలకు, మండపేట పట్టణానికి పేరు తీసుకురావాలన్నారు.

వినియోగదారులకు చట్టాలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి - పెద్దాపురం
ప్రతి వార్డు పరిధిలో సచివాలయ సిబ్బంది వినియోగదారుల హక్కులు, చట్టాలపై ప్రజలకు అవగాహన పెంచాలని వినియోగదారుల సంఘం అధ్యక్షులు భళ్లమూడి సూర్యనారాయణ మూర్తి అన్నారు. బుధవారం స్థానిక అంకయ్యపేటలోని 18, 19, 20, 21 వార్డులకు సంబంధించిన వార్డు సచివాల యాల్లో వినియోగదారుల చట్టాలపై అవగాహన సదస్సులు నిర్వహించారు. వినియోగదారులు వస్తువులు కొనుగోలు చేసినప్పుడు కల్తీ సరుకులు, కొలతలు, తూకాలు మోసానికి గురైనట్టు భావిస్తే జిల్లా వినియోగ దారుల కమిషన్ ద్వారా న్యాయం పొందవచ్చన్నారు. ఈ సదస్సులో సచివాలయాల కార్యదర్శులు ఐ.బాలాజీ,వై భావనాదీప్తి, వినియోగదారుల సంఘం కార్యదర్శి ఎం భాస్కర్ రావు, సభ్యులు వేదుల శ్యామల ,కేవీవి లక్ష్మి, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

అందరి సహకారంతోనే డ్రగ్స్ రహిత సమాజం

ప్రజాశక్తి - ఆలమూరు
అందరి సహకారంతోనే డ్రగ్స్ రహిత సమాజ స్థాపన సాధ్యమని ఎస్ఇబి సిఐ కె.శ్రీధర్, ఎస్ఐ రాంబాబు, డిటి జానకిరాఘవ అన్నారు. మత్తు పదార్థాల నివారణపై మండల రెవెన్యూ కార్యాలయం వద్ద గోడ పత్రికను వారు ఆవిష్కరించారు. మత్తు పదార్థాల వాడకం వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు. యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండాలన్నారు. అలాగే సారా రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారి రమాయమ్మ, విఆర్‌ఒ కుమార్, ఎక్సైజ్ అధికారి రాజు, తదితరులు పాల్గొన్నారు.

పబ్లిక్ నోటీసు
మహారాజశ్రీ కొవ్వూరు 9వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో
G.W.O.P. No. 52/2022
మైనరు/వార్డు: మాస్టర్ ఆలపాటి సాయి వెంకట సాత్విక్, వయస్సు 6 సం॥ల 7 మాసములు, పుట్టినతేది: 13-01-2016, సంరక్షణ, తరుపున సంరక్షకుడు/ తండ్రి/ పిటీషనరు ఆలపాటి మురళీకృష్ణ
Between:
1. ఆలపాటి మురళీకృష్ణ (ప్రతిపాదిత గార్డియన్), తండ్రి: సుబ్బారావు, నివాసం: డోర్ నెం. 4-1/2, ఓల్డ్ ఏజ్ హోం వద్ద, చాగల్లు, చాగల్లు మండలం, లోగడ ప॥గో॥జిల్లా, ప్రస్తుతం తూ॥గో॥జిల్లా. **-పిటీషనరు**
మరియు
1. -నిల్- **-రెస్పాండెంట్లు**

పిటీషనర్, మైనరు/వార్డు పేరున రిజిష్టర్డు చేసిన ఈ దిగువ షెడ్యూలు ఆస్తి ఖాళీ స్థలము అయివుండి, మైనరు/వార్డు పేరున ఎక్కువ కాలము వున్నప్పటికి ఎట్టి ఉపయోగము లేనందున, సదరు షెడ్యూలు ఆస్తిని విక్రయించి, విక్రయించగా వచ్చిన క్రియ ధనంతో మైనరు/వార్డు అభివృద్ధి నిమిత్తం క్రియ ప్రతిఫలమును కోర్టు వారు సూచించిన ప్రకారము డిపాజిట్టు/ ఇన్వెస్ట్ చేయుటకు అనుమతి ఇప్పించమని కోరుతూ పిటీషనర్ పై నెంబరు గార్డియన్ ఓ.పి. నెం. 52/2022 ను దాఖలా చేసియున్నారు. ఇందుపై ఎవరికైనా ఏమైనా ఆక్షేపణలు/ అభ్యంతరములు వున్న యెడల సదరు పిటీషన్ **వాయిదా తేది: 13-02-2023వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టులో హాజరై తెలియజేసుకొనవచ్చును.
షెడ్యూలు: గతంలో పశ్చిమగోదావరి జిల్లా, ప్రస్తుతం తూర్పుగోదావరి జిల్లా, కొవ్వూరు సబ్ రిజిస్ట్రార్‌లో చేరిన, చాగల్లు మండలం, చాగల్లు గ్రామం తాలూకు, 4వ వార్డు, డోర్ నెం. 4-2/1 కు సమీపమున గల ఆర్.యస్. నెం. 645/2 పూరా య. 1-51 ట్లులో మధ్య చ॥గ॥ 256 1/2లులో తూర్పువైపు చ॥గ॥ 110 1/2లులో దక్షిణం వైపు చ॥గ॥ 97లు ఖాళీ స్థలమునకు హద్దులు.
తూర్పు: అ. 28'-10" లు - ఇరువది అడుగుల రోడ్డు. **దక్షిణం:** అ. 30'-5" లు - దండమూడి సాంబశివరావు గారి సరిహద్దు గోడ. **పడమర:** అ. 28'-6" లు - ఆలపాటి నారాయణ గారి స్థలం. **ఉత్తరం:** అ. 30'-5" లు - ఆలపాటి నారాయణ గారి స్థలం. ఈ హద్దుల మధ్య చ॥గ॥ 97లు ఖాళీ స్థలము, ఇందలి సర్వం సహా, ఇందలి సమస్త ఈజిమెంటు హక్కులతో సహా.
స్థలం: కొవ్వూరు **కోడూరి నరసింహారావు**
తేది: 27-01-2023 పిటీషనరు తరుపు న్యాయవాది, కొవ్వూరు

దేవదాయ ధర్మదాయ శాఖ
శ్రీ బాలబాలాజీ దేవస్థానం, అప్పనపల్లి
మామిడికుదురు మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
సీల్డు / టెండరు-కమ్-బహిరంగ వేలం ప్రకటన
ఆర్.సి. నెం. బి5/15-2/2023, తేది: 08-02-2023
ది. 20-02-2023వ తేదీ మ॥ గం॥ 03.00లకు డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, మామిడికుదురు మండలం, అప్పనపల్లి గ్రామములో వేంచేసియున్న శ్రీ బాల బాలాజీ దేవస్థానం నందు ఈ దిగువ ఉదహరించిన వాటికి టెండరు-కమ్-బహిరంగ వేలం మరియు సరఫరా ఐటమ్‌నకు సీల్డు టెండర్లు నిర్వహించబడును.

వ.నం.	వివరములు	కాలపరిమితి	ధరావత్తు రూ.
1.	క్లాత్ క్యారీ బ్యాగులు మరియు లడ్డు, పులిహోర ప్రసాదముల పేపరు కవర్లు (సీల్డు టెండరు)	1-4-2023 నుండి 31-3-2024	25,000-00
2	శ్రీస్వామివారికి భక్తులు సమర్పించిన బియ్యం ప్రోగుచేసుకొని తీసుకొనిపోవు లైసెన్స్ హక్కు	1-4-2023 నుండి 31-3-2024	50,000-00
3	కూరగాయలు (సీల్డు టెండరు)	1-4-2023 నుండి 31-3-2024	50,000-00
4	ప్రింటింగ్ (సీల్డు టెండరు)	1-4-2023 నుండి 31-3-2024	20,000-00
5	పువ్వులు, పూలదండలు (సీల్డు టెండరు)	1-4-2023 నుండి 31-3-2024	50,000-00
6	నిత్యపూజలకు కొబ్బరికాయలు, అరటి పళ్ళు, పాలు, పెరుగు (సీల్డు టెండరు)	1-4-2023 నుండి 31-3-2024	5,000-00
7	కేశఖండన శాలకు బ్లేడ్సు (సీల్డు టెండరు)	1-4-2023 నుండి 31-3-2024	20,000-00
8	ఖాళీ డబ్బాలు పంచదార, బియ్యం సంచులు నూనె డబ్బాలు తీసుకొనుపోవు లైసెన్స్ హక్కు	1-4-2023 నుండి 31-3-2024	10,000-00

షరతులు: **1.** ఈ బహిరంగ వేలము ఆంధ్రప్రదేశ్, దేవదాయ ధర్మదాయ శాఖ, అమరావతి, గొల్లపూడి వారి మంజూరు వుత్తర్వులకు లోబడి శ్రీ బాలబాలాజీస్వామి వారి దేవస్థానం కార్యనిర్వహణాధికారి వారిచే నిర్వహించబడుచున్నది. **2.** సీల్డు టెండరుకు దాఖలు చేయువారు రూ. 1,000/-లు చెల్లించి టెండరు షెడ్యూల్స్ కార్యాలయం పనివేళలయందు ది. 14-02-2023న 10 గం॥ల నుండి ది. 20-02-2023 మ॥ 1.00 గం॥ వరకు పొందవచ్చును. **3.** సీల్డు టెండరు /బహిరంగ వేలం పాటలలో పాల్గొనువారు ధరావత్తును కార్యనిర్వహణాధికారి, శ్రీ బాలబాలాజీ దేవస్థానం వారి పేరున ఏదేని జాతీయ బ్యాంకు నుండి డి.డి తీసి టెండరుతో జత చేయవలెను. సీల్డు టెండరు/ బహిరంగ వేలం పాటలలో పాల్గొనువారు నగదు రూపేణ చెల్లించి సదరు వేలం ప్రక్రియలో పాల్గొనవచ్చును. సీల్డు టెండర్లు దాఖలు చేయు ఆఖరు తేది. 20-02-2023 మ॥ 02-00 గంటలలోపు టెండరు బాక్సు నందు వేయవలెను. **4.** సీల్డు టెండర్లు అదేరోజు అనగా తేది. 20-02-2023 మ॥ 03.00 గం॥లకు దేవస్థానం కార్యాలయం నందు టెండరుదారుల సమక్షంలో తెరువబడును. **5.** ఇతర షరతులు మరియు వివరములు కార్యాలయం పనివేళలందు ఫోన్ నెంబరు 08862-239562, 9491000720 ద్వారా సంప్రదించి తెలుసుకొనవచ్చును.

అప్పనపల్లి
08-2-2023
చైర్మన్ & ధర్మకర్తల మండలి సభ్యులు
సహాయ కమిషనరు మరియు కార్యనిర్వహణాధికారి